జీసస్ బోధనలు మానవాళికి అనుసరణీయం



ఈస్టర్ వేడుకలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి

గౌతంనగర్: జీసస్ బోధనలు మానవాళికి అనుసరణీయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్‌లోని హిల్‌టాప్ కాలనీలో గల బాప్టిస్ట్ చర్చి, తుకారం గేట్, కార్మెల్‌హిల్ టాప్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్, చర్చి చైర్మన్ రాబిన్ బోస్, స్పీకర్ రెవరెండ్ సంపత్‌కుమార్, పాస్టర్ రెవరెండ్ పూర్ణచందర్, లియోనార్డ్, క్రైస్తవ సోదరీసోదరులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్‌లో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం



ఆర్ఓ ప్లాంట్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐడియా ఎస్టేట్ డైరెక్టర్ పవన్‌రెడ్డి

పోచారం: అన్నోజిగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ ఆధ్వర్యంలో ఐడియా ఎస్టేట్ డైరెక్టర్ బి.పవన్‌రెడ్డి తండ్రి మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీరు సదుపాయం కల్పించేందుకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.వెంకటేశ్, కార్యదర్శి మీనాక్షి, ఐడియా ఎస్టేట్ యాజమాన్య కమిటీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, హెచ్‌ఎం కవిత, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలి



మహిళామోర్చా సమావేశంలో పాల్గొన్న ఈటల జమున

గౌతంనగర్: మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి భారత ప్రధాని మోదీకి కానుకగా ఇవ్వాలని రాజేందర్ సతీమణి జమున అన్నారు. ఆదివారం గౌతంనగర్‌లో బీజేపీ మహిళామోర్చా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జమున హాజరై మాట్లాడుతూ మహిళా మోర్చా నేతలు, బీజేపీ శ్రేణులు కలిసికట్టుగా ఉండి రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, మహిళా మోర్చా నాయకులు మంజుల, స్వర్ణలత, పుష్పలత, సుధా, రీతుతోపాటు స్థానిక నాయకులు బాలసుబ్రహ్మణ్యం, బండారి రవి, గణేష్ ముదిరాజ్, బలరాం, రాకేష్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

ఈటలను గెలిపించండి

గౌతంనగర్: కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జయగిరి లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతు ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.



మౌలాలిలో మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, నాయకులు ఈసం రాకేష్, గణేష్ ముదిరాజ్, ప్రకాష్, మంజుల, స్వర్ణలత, మంత్రవాది రాంచందర్ తదితరులు ఉన్నారు.

దేశం భద్రంగా ఉండాలంటే బీజేపీ గెలవాలి

మౌలాలి: దేశం భద్రంగా ఉండాలంటే కేంద్రంలో మరోసారి బీజేపీ రావాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్ గీతానగర్ పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశమయ్యారు. ‘‘నా స్వప్నం 370 సీట్లలలో మల్కాజ్‌గిరి ఉండాలి, అది నేను అనుకుంటే జరగదు, మీరు అనుకుంటేనే సాధ్యమవుతుంది, నన్ను పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే మల్కాజ్‌గిరిని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే



ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, రాజీవ్‌నగర్‌లోని చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యతో పాటుగా పాస్టర్లు పాల్గొన్నారు.

శాంతిని నెలకొల్పాలి

బోడుప్పల్: ఏసుక్రీస్తు బోధనలు అవలంభించడం ద్వారా ప్రపంచంలో శాంతిని నెలకొల్పవచ్చని జేజీఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు అన్నారు. బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఈస్టర్ ఆరాధనల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్ పన్నీర్ సెల్వం, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ ఇబ్రహీం పట్నం వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





మత్స్యకారులకు భరోసా..!

చేపలవేటలో ప్రమాదవశాత్తు మరణిస్తే ..

వారి కుటుంబాలకు పీఎం మత్స్య బీమా యోజన కింద ఆర్థిక సాయం

- మత్స్యసంఘాల సభ్యులకు మాత్రమే పథకం వర్తింపు
- మరణించిన 90 రోజుల్లో దరఖాస్తు చేసుకుంటే రూ.5 లక్షల బీమా

సాక్షి,మేడ్చల్ జిల్లా: మత్స్యకారుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం వారి కుటుంబాలకు భరోసానిస్తోంది. కులవృత్తి అయిన చేపల వేటలో ప్రమాదవశాత్తూ నీటమునిగి, రోడ్డు ప్రమాదం, విద్యుదాఘాతం తదితర కారణాలతో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రధానమంత్రి మత్స్య బీమా యోజన పథకంలో ఆర్థిక సాయం అందజేస్తారు. సామూహికంగా లబ్ధి చేకూర్చేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకం పలు మత్స్యకారుల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోంది.

మత్స్య పారిశ్రామిక సంఘాల సభ్యులకు వర్తింపు

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 80 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉండగా, ఇందులో 3,474 మంది సభ్యులు ఉన్నారు. 13 మహిళా మత్స్య పారిశ్రామిక సంఘాలు, 3 ఫిషర్‌మెన్ మార్కెంటింగ్ కోఆపరేటివ్ సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల సభ్యులందరికీ బీమా పథకం వర్తిస్తోంది. ఈ పథకంలో సభ్యులందరి తరపున ప్రభుత్వాలే ఏటా ప్రీమియం సొమ్ము చెల్లిస్తాయి. సంఘాల్లో నూతనంగా సభ్యత్వం తీసుకున్న సభ్యులు కూడా సామూహిక ప్రమాదబీమా పథకం సైట్‌లో పేర్లను నమోదు చేసుకుంటే జిల్లా మత్స్యశాఖ అధికారులు పరిశీలించి అర్హులను పథకంలో చేర్చేలా చర్యలు తీసుకుంటారు.

పరిహారం పొందాలంటే..

ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు బీమా పరిహారం అందాలంటే బాధిత కుటుంబసభ్యులు సకాలంలో జిల్లా మత్స్యశాఖ అధికారులకు దరఖాస్తు అందజేయాల్సి ఉంటోంది. మృతి చెందిన 90 రోజుల్లోగా జిల్లా కార్యాలయానికి సమాచారం అందించాలి. వారిచ్చే దరఖాస్తుపత్రంలో వివరాలు పొందుపర్చి మరో రెండు నెలల్లో పోలీస్ ఎఫ్ఐఆర్, పంచనామా, మరణ ధ్రువీకరణ, వారసత్వ ధ్రువీకరణ, పోస్టుమార్టం పత్రాలను జిల్లా మత్స్యశాఖ అధికారికి అందజేస్తే వారు ఉన్నతాధికారులకు నివేదిస్తారు. సభ్యుల నామినీకి రూ.5 లక్షల బీమా సొమ్ము అందజేస్తారు. ఈ వ్యవహారంలో పైరవీలు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా నామినీ బ్యాంకు ఖాతాలో పరిహారాన్ని జమ చేస్తారు. బీమా మంజూరైన బాధితుల పేర్లతో కూడిన జాబితాను జిల్లా కార్యాలయానికి పంపిస్తారు. ఈ పథకంలో జిల్లావ్యాప్తంగా పలు మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థికసాయం అందుతోంది.

నిరంతరంగా సభ్యుల నమోదు ప్రక్రియ



మత్స్య పారిశ్రామిక సంఘాల్లోని సభ్యులందరికీ బీమా సౌకర్యం ఉంటుంది. నూతన సభ్యుల నమోదు ప్రక్రియ నిరంతరం జరుగుతోంది. కొత్తగా చేరే సభ్యులకు చేపలు పట్టే నైపుణ్యంలో పరీక్షలు నిర్వహించి ఎంపిక చేస్తాం. చేపలు పట్టడం, వల విసరడం, వల అల్లడం తదితర పనులు వచ్చిన వారికే సభ్యత్వం ఇస్తాం.

– పూర్ణిమా, జిల్లా మత్స్యశాఖ అధికారి, మేడ్చల్–మల్కాజిగిరి

ఆర్థిక సహాయం



సహాయాన్ని అందజేస్తున్న రాముయాదవ్

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్‌లోని ఇందిరా నెహ్రూనగర్‌కు చెందిన శోభ అనే మహిళ ఈ ఇటీవల అనారోగ్యంతో మృతి మరణించింది. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్ శోభా కుటుంబానికి ఆదివారం 10 వేల రూపాయల సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

పోచారం: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోచారం పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. సీఐ రాజు తెలిపిన వివరాలు... వెంకటాద్రి టౌన్‌షిప్ వద్ద అనుమానాస్పదస్థితిలో ఉన్న అన్నానగర్‌కు చెందిన జి.శ్రీనివాసచారి(39) అదుపులోకి తీసుకొని విచారించగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు చెప్పాడు. నిందితుని వద్ద లభించిన కింగ్‌ఫిషర్ బీర్ సీసాలు 12, రాయల్ స్టాగ్ బాటిల్ 1, ఆఫీసర్స్ చాయిస్ బాటిల్ 1, యాంటిక్యుటీ బ్లూ 3 బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆర్‌ఆర్ మోటార్స్ ముందు బాధితుల ధర్నా



మల్లాపూర్‌లోని ఆర్‌ఆర్ మోటార్స్ వద్ద ధర్నా చేస్తున్న బాధితులు

మల్లాపూర్: మార్కెట్ కంటే తక్కువ ధరకు ద్విచక్రవాహనాలను ఇప్పిస్తామని మోసం చేశారంటూ బాధితులు ఆదివారం నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్‌లోని ఆర్ ఆర్ మోటార్స్ షాపు ముందు బాధితులు విజేయేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంబిక, పిట్టల నరేష్, ప్రవీణ్ ధర్నా చేపట్టారు. అనంతరం బాధితులు మీడియాతో మాట్లాడారు. ఆర్‌ఆర్ మోటార్స్ యాజమాని రమణారెడ్డి ద్విచక్రవాహన హోండా యాక్టివ్‌ను మార్కెట్ ధర కంటే తక్కువగా ఇప్పిస్తామని చెప్పడంతో చాలామంది రూ.80 వేల చొప్పున కట్టామని, దాదాపు రూ.1 కోటి పైగా వసూలు చేసుకొని కుచ్చుటోపి పెట్టి గోవాలోలో ఎంజాయ్ చేస్తున్నాడన్నారు. ఈ మేరకు నాచారం పోలీసులకు రమణారెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

రామంతాపూర్: ఇందిరానగర్‌లోని ప్రతిభా విద్యానికేతన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమాలలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు కరస్పాండెంట్ గోపిడి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ గాదె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ప్రియాంక, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంగీత నాటక అకాడమి అవార్డీ నాట్య గురువు మద్దాలి ఉషాగాయిత్రి శిష్యబృందం నిర్వహించిన అన్నమయ్య అమృత ధార, కూచిపూడి, నృత్య ప్రదర్శనలు అలరించాయి. వీటితోపాటు అన్నమయ్య సంకీర్తనలను వాసవి, నీరజ, లక్ష్మీశ్రీ, సుప్రియ, శ్రద్ధ, తన్మయ, వైష్ణవి, దీపికా, సహాస్రలు ప్రదర్శించి మెప్పించారు.



ఉప్పల్ మిని శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన

ఘనంగా నేమూరి జన్మదిన వేడుకలు

కుషాయిగూడ: బీఆర్ఎస్ యువనేత నేమూరి మహేష్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం చర్లపల్లి సిరి గార్డెన్స్‌లో ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మహేష్‌గౌడ్‌తో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, పాండాల శివకుమార్‌గౌడ్, బొడిగె రాజుగౌడ్, డప్పు గిరిబాబు, శేర్ మణేమ్మ, వెంకటేష్‌గౌడ్, కడియాల బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: సునీతారెడ్డి



సునీతామహేందర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న సురేశ్‌యాదవ్ తదితరులు

మల్కాజిగిరి: రాష్ట్రంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సఫిల్‌గూడ లేక్ వద్ద ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పార్టీ ప్రకటించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కాగా,సునీతా మహేందర్‌రెడ్డి మల్కాజిగిరిలో ప్రచారానికి వచ్చిన సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు భువనగిరి సురేశ్‌యాదవ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



భవానీనగర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలపాటు కొనసాగనున్నట్లు ఎన్నికల అధికారి హరినాథ్‌రెడ్డి తెలిపారు. కాలనీ అధ్యక్షులుగా రాగిరి మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కంచర్ల మధుసూదన్ రెడ్డి, కోశాధికారి ఆనంద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా భవానీ అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, రాయుడు, రమేష్, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, తోట రమేష్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్, శ్రీధర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా నవీన్ గౌడ్, సంతోష్‌కుమార్, జనార్ధన్‌రెడ్డి, రాంమోహన్, భాస్కర్ చారి, తదితరులు ఎన్నుకున్నారు.

నేత్రపర్వంగా అయ్యప్ప స్వామి జయంత్యోత్సవాలు



స్వామివారికి జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా: తెలంగాణ అయ్యప్పస్వామి సేవార్థి ఐక్యవేదిక తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ అయ్యప్ప స్వామి జయంత్యోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ హోమీజే బాబా కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. విశిష్ట అతిథులుగా శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థాన పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతి స్వామి విచ్చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు వాకిటి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి డి. మోహన్‌రావు, కోశాధికారి హేమలత, నాగేంద్రప్రసాద్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, స్థానిక నేతలు కాసం మహిపాల్‌రెడ్డి, మల్కా రమాదేవి, మల్లేశం, నందు, శ్రీనివాస్, అచ్యుత్, రామచందర్, సంతోష్, అరుణ్, బాలయ్య, వినోద్, ప్రసాద్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అంబలి సేవాకేంద్రం ప్రారంభం



అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: నాచారంలో దాచేపల్లి ధనలక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవికాలం ఉచిత అంబలి కేంద్రాన్ని మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల కొరకు ఉచితంగా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేడల మల్లికార్జున్‌గౌడ్, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన ‘ప్రమీల కాపురం’ నాటక ప్రదర్శన



ప్రమీల కాపురం నాటక ప్రదర్శనలో నటులు

మల్లాపూర్: రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యం, మండవల్లి ఆర్ట్స్ అసోసియేషన్ మాడుగుల వెంకట కృష్ణమోహన్ రచించిన ప్రమీల కాపురం సందేశాత్మక నాటికను మల్లాపూర్ నెహ్రూనగర్‌లో ప్రదర్శించారు. దాదాపు 200 సార్లు ప్రమీల కాపురం నాటికను ప్రదర్శించిన కళాకారులను సత్కారించారు. ఈ ప్రదర్శనలో రంగస్థల నటీమణి మను ప్రియ, నటులు ఐరేని రమేష్‌గౌడ్, సత్యనారాయణ ఫణిందర్, సాయి ప్రవన్, ఇంతియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

‘రన్ ఫర్ జీసెస్’ ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఉప్పల్: ఈస్టర్ పండుగల సారాంశాన్ని ప్రజలందరికీ తెలిపేందుకుగాను ఉప్పల్‌లో ఆదివారం ఉప్పల్ చర్చస్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసెస్ అనే ర్యాలీ నిర్వహించారు. అధ్యక్షులు గోన ఫిలిప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్, బీరప్పగడ్డ, వీటీ కమాన్ మీదుగా గాంధీనగర్ చేరుకుంది. ఈ కార్యక్రమంలో జెరుసలేం మత్తయ్య, పాస్టర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం వైభవంగా జరిగింది. గత మూడు రోజుల నుంచి జరుగుతున్న అమ్మవారి కళ్యాణం ఆదివారం ఘనంగా ముగిసింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతోపాటు ఒగ్గు కళాకారులతో అమ్మవారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌లు మేకల సునీత రాముయాదవ్, ఏకే మురుగేష్‌లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌లు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం